క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మీర్‌పేట: విద్యుత్ తీగల కింద చెట్లకొమ్మల తొలగింపు కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మీర్‌పేట ఏఈ బాలాగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ లలితానగర్ ఫీడర్ పరిధిలోని గాయత్రినగర్, జిల్లెలగూడ, వెంకటసాయికాలనీ, కమలానెహ్రూనగర్, సీతాహోమ్స్, వెంకటేశ్వరకాలనీ, మిథులానగర్, లక్ష్మీనర్సింహాస్వామిగుట్ట, మల్‌రెడ్డి రంగారెడ్డినగర్, లలితానగర్‌లలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు. 11కేవీ జయశ్రీకాలనీ ఫీడర్ పరిధిలోని ప్రగతినగర్, సీతాహోమ్స్, సర్వోదయనగర్, శివసాయికాలనీ, సాయివిహార్‌నగర్, ఎంఎల్ఆర్ కాలనీ, జయశ్రీకాలనీ, వినాయకనగర్, శివాజీనగర్, తిరుమల ఎన్‌క్లేవ్, సుమిత్రా ఎన్‌క్లేవ్, స్వాగత్ హోటల్, మీర్‌పేట కూడలి వరకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

హుడాకాంప్లెక్స్‌లో..

హుడాకాంప్లెక్స్: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గురువారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ కే.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ నేతాజీనగర్, ఆలిండియా రేడియో, ప్యారడైజ్ విల్లాస్, విజయానగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు. 11కేవీ సిరికాలనీ ఫీడర్ పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 గంటల వరకు. 11కేవీ సీతారామాపురం ఫీడర్ పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

బోనాల ఉత్సవాలకు తరలిరావాలి

కందుకూరు: ఆషాఢమాసం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో గురువారం నిర్వహించనున్న బోనాల ఉత్సవాలకు మండలం నుంచి పెద్దఎత్తున మహిళలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్‌ముదిరాజ్ బుధవారం ఓ ప్రకటనలో కోరారు. సాయంత్రం 5 గంటలకు ఎమ్మెల్యే సబితారెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ క్యాంపు కార్యాలయం నుంచి కట్టమైసమ్మ ఆలయం వరకు భారీఎత్తున బోనాలతో తరలివెళ్లనున్నారన్నారు. ఉత్సవాలను విజయవంతం చేసేలా మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రణాళిక

కమిషనర్ సరస్వతి



పొదుపు సంఘాల స్టాళ్లను పరిశీలిస్తున్న కమిషనర్ సరస్వతి

బడంగ్‌పేట్: నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దూరం చేసేందుకే ప్రభుత్వం వందరోజుల ప్రణాళిక మొదలుపెట్టినట్లు కమిషనర్ పి.సరస్వతి తెలిపారు. ఇందులో భాగంగా 45వ రోజు బుధవారం పొదుపు సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆమె విచ్చేసి ప్రారంభించారు. మహిళలు స్వశక్తితో తయారు చేసిన ఆహార పదార్థాలు, వస్తువులను కొనుగోళ్లు చేసి ఉపాధి కల్పించేలా చూడాలని ఆమె కోరారు. అనంతరం సమావేశ మందిరంలో నమస్తే డే సందర్భంగా పీపీ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ జాన్ కృపాకర్, మేనేజర్ నాగేశ్వర్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి, ఈఈ మౌనిక, ఆర్.శంకర్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరు: మహిళలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించి, వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. మహాలక్ష్మీ పథకంతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోందన్నారు. రూ.500 వంట గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్‌ల కేటాయింపు వంటి పథకాలతో పాటు స్వయం సహాయక సంఘాల సభ్యులను బలోపేతం చేయడానికి కృషి చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతిగా ఉందని కొనియాడారు.



వెంకటాద్రినివాస్‌లో ఆలయాన్ని అలంకరిస్తున్న నిర్వాహకులు



బాలాపూర్‌లో..

ముస్తాబవుతున్న ఆలయాలు

నేడు బాలాపూర్‌లో బోనాలు

బడంగ్‌పేట్: ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు అవుతున్నాయి. పోచమ్మ, ఎల్లమ్మ, ఎర్ర మైసమ్మ, నల్ల పోచమ్మ, పోచమ్మ, బంగారు మైసమ్మ, కోట మైసమ్మ దేవాలయాలను నిర్వాహకులు సర్వాంగసుందరంగా అలంకరిస్తున్నారు. ఆదివారం లాల్‌దర్వాజ బోనాల రోజునే.. బడంగ్‌పేట మున్సిపాలిటీ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్, బడంగ్‌పేట, అల్మాస్‌గూడలో ఉత్సవాలు నిర్వహించనున్నారు. అందుకు తగిన ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు మున్సిపాలిటీ సిబ్బంది పరిశుభ్రం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. బాలాపూర్‌లో మైసమ్మ, పోచమ్మ, నల్లపోచమ్మలకు భక్తులు గురువారం బోనం ఎత్తనున్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో పండుగ వాతావరణ నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది ఆలయాల వద్ద తగిన ఏర్పాట్లు చేశారు. పర్యవేక్షిస్తున్నారు. సంబురాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బాలాపూర్, పహాడీషరీఫ్, మీర్‌పేట్, ఆదిబట్ల పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు

అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సుభాన్‌యాదవ్, నాయకులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో గ్రీన్‌హోమ్స్ పేరుతో వెలసిన అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. బుధవారం కమిషనర్ పి.సరస్వతికి యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు వల్లపు సుభాన్‌యాదవ్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాదర్‌గుల్‌లో సర్వే నంబర్లు 817, 830-847, 851, 854, 855, 856లలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో గ్రీన్ హోమ్స్ పేరుతో కొంత లేఅవుట్ చేశారని, అదే పేరుతో వెంచర్‌ను పెంచుకుంటూ పోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా వెంచర్‌ను ఏర్పాటు చేస్తూ మోసపూరితంగా అందులోని ప్లాట్లను అమ్ముకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ వెంచర్‌లోనే వరద నీటి కాలువ ఉందని, సున్నం చెరువు నిండితే ఈ కాలువ నిరంతరం పారుతూ ఉంటుందన్నారు. వెంచర్ చేసిన నిర్వాహకులు వరదనీటి కాలువను పూడ్చి చదును చేస్తున్నారని పేర్కొన్నారు. అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకొని, వరదనీటి కాలువను పూడ్చి వేయకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం

మాజీ మేయర్ చిగురింత పారిజాత



బాధితులకు చెక్కులు అందజేస్తున్న మాజీ మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాతనర్సింహారెడ్డి అన్నారు. బుధవారం ఆమె కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా పారిజాత మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో హాస్పిటల్‌లో చేరి అప్పుల పాలు అయిన వారికి సీఎంసహాయనిధి వరంలా మారిందన్నారు. రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబాలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పి.సుదర్శన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిగురింత దయారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్‌యాదవ్, జెల్ల రమేశ్‌గౌడ్, శ్రీరాములు, ఉమేశ్ తదితరులు ఉన్నారు.

20న లెనిన్‌నగర్ కట్టమైసమ్మ బోనాలు



ఆలయం వద్ద సమావేశమైన దేవాలయ ప్రతినిధులు

మీర్‌పేట: ఈ నెల 20వ తేదీన మీర్‌పేట పరిధి లెనిన్‌నగర్ కట్టమైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ దిండు రాజుగౌడ్ తెలిపారు. బోనాల ఏర్పాట్లకు సంబంధించి బుధవారం ఆలయం వద్ద ఆలయ కమిటీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం బోనాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున అమ్మవారికి బోనం సమర్పించేందుకు వస్తారన్నారు. అందుకు తగ్గట్లుగానే ఈ సంవత్సరం కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ జటావత్ శ్రీనివాస్‌నాయక్, ప్రతినిధులు వేముల నర్సింహ, జటావత్ రవినాయక్, ఆలంపల్లి నర్సింహ, నోముల లక్ష్మణ్, వెంకటేశ్, లింగం, రాజశేఖర్, సంపత్, నాగరాజు, అంజయ్య ఉన్నారు.

దేవాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు



సమావేశంలో మాట్లాడుతున్న డీసీ సుజాత

ఎల్‌బీనగర్: బోనాల పండగను పురస్కరించుకుని సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం వివిధ విభాగాల అధికారులు, కార్పొరేటర్లతో డీసీ సుజాత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, నాలా పూడికతీత, నీటి నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి పనులు చేపడుతున్నామన్నారు. భారీ వర్షాల సమయంలో అని విభాగాల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బోనాలకు దేవాలయాల వద్ద భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు రాధా ధీరజ్‌రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, నాయికోటి పవన్‌కుమార్, ఆకుల శ్రీవాణి, ఈఈ శ్రీనివాస్, డీఈలు విజయ్ కుమార్, నవీన్‌కుమార్, సీఐలు సైదిరెడ్డి, వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలకు పరిష్కారం



పారిశుద్ధ్య కార్మికులతో కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: డివిజన్‌లోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. శ్రీపురం కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు బుధవారం ఆయన కాలనీలో పర్యటించగా పేరుకుపోతున్న చెత్తతో ఇబ్బందులు పడుతున్నామని ఈ సందర్భంగా స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి చెత్త తరలించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పద్మారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ముత్యం రావు, చంద్రయ్య, నారాయణరెడ్డి, విఠల్‌రెడ్డి, సికిందర్ రెడ్డి పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

మీర్‌పేట: విద్యార్థుల్లో చిన్న నాటి నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించాలని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్‌సీసీ మొదటి బెటాలియన్ క్యాప్టెన్ డా.ఎం.శ్రీనివాస్ తెలిపారు. మీర్‌పేట గాయత్రినగర్‌లోని రవింద్రభారతి పాఠశాలలో బుధవారం పదవీ ప్రమాణ స్వీకారోత్సవ వేడుక ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు సమాజంపై అవగాహన కల్పించాలని, క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. అనంతరం ప్రమాణస్వీకారం చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణజ్యోతి, డీన్ ప్రమీల, డీఏ క్రాంతికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మాక్ పోలింగ్



క్యాబినెట్ ఎలక్షన్‌లో ఎన్నికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బడంగ్‌పేట్: బడంగ్‌పేట్‌లోని రవింద్రభారతి స్కూల్‌లో బుధవారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. అనంతరం గెలిచిన విద్యార్థులతో పదవీ ప్రమాణస్వీకారం చేయించారు. ఎన్‌సీసీ మూడో అధికారి జెస్సిక హాజరయ్యారు. విద్యార్థినీ విద్యార్థులకు బ్యాడ్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. పోటీత త్వం అనేది చిన్నప్పటి నుంచే అలవాటు చేసు కోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రావణి, డివిజన్ ఇన్‌చార్జి క్రాంతికుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నియామకం

మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత కో–ఆర్డినేటర్‌గా గ్రామానికి చెందిన స్వర్ణగంటి సుభాష్ నియమితులయ్యారు. బుధవారం మండల పరిధిలోని తుక్కుగూడ కేఎల్లార్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ వినతిపత్రం అందజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవీ బాధ్యతలు అప్పగించిన మాజీ ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్

మలక్‌పేట: మూసారంబాగ్‌లో బుధవారం జీహెచ్ఎంసీ అధికారులు పారిశుద్ధ్యంపై చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. దిల్‌సుఖ్‌నగర్, మూసారంబాగ్ ప్రాంతాల్లో పేరుకుపోయిన మట్టికుప్పలు, వ్యర్థాలు తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఆషాఢమాసం బోనాల సందర్భంగా కాలనీలు, బస్తీలలో చెత్త చెదారం, వ్యర్థాలు లేకుండా శుభ్రం చేయాలన్నారు. శానిటేషన్ నిర్వహణలో అవకతవకలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ జవాన్ రాజు, రాంకీ ఇన్‌చార్జి దినేష్, సూపర్‌వైజర్ కళ్యాణ్, ఎస్ఎఫ్ఏలు గణేష్, సుభాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

దిల్‌సుఖ్‌నగర్: ఈ నెల 21న జరిగే భీమ్ ఆర్మీ ఫార్మేషన్ డే విజయవంతం చేయాలని భీమ్ ఆర్మీ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ నక్క శరత్ కుమార్ (చరణ్) పిలుపునిచ్చారు. బుధవారం ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో భీమ్ ఆర్మీ ఫార్మేషన్ డే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడపగడపకు విద్యా అనే నినాదంతో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ అధిక ఫీజులను నియంత్రించాలని, అనుమతి లేని పాఠశాలలు, కళాశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, శ్రీనివాస్, హరీష్, పాషా, చారి పాల్గొన్నారు.

పార్కులు, ఓపెన్ స్థలాలు అన్యాక్రాంతం

బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీరాములుయాదవ్



రిలే నిరాహారదీక్షలో మాట్లాడుతున్న శ్రీరాములుయాదవ్

బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లోని పార్కులు, ఓపెన్ స్థలాలు బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు మాయం చేశారని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ ఆరోపించారు. మున్సిపాలిటీలోని పార్కు స్థలాలు, ఓపెన్ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయని, వాటిని రక్షించాలని కోరుతూ.. బుధవారం కార్పొరేషన్ ఎదుట మున్సిపల్ అధ్యక్షుడు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణారెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున నాయకులు రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అందెల శ్రీరాములు యాదవ్, జిల్లా మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి హాజరై సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ నాయకులు కలిసి కార్పొరేషన్‌ను అవినీతిలో ముంచుతున్నారని విమర్శించారు. కార్పొరేషన్‌లో కొన్ని వేల గజాల పార్కు స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయని దీనిపై బీజేపీ నాయకులు, అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒకరికొకరు సహకరించుకుంటూ కబ్జాలకు పాల్పడుతూ.. కబ్జాదారులకు పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. కబ్జాలకు గురైన పార్కు స్థలాలను కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకొని కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడలా నిరాహారదీక్షలు, ధర్నాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకుడు పాపయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, నడికుడి యాదగిరి, మద్ది రాజశేఖర్‌రెడ్డి, పార్టీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

మహేశ్వరం: స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధి నాగారంలోని ఓ ఫామ్ హౌస్‌లో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, పార్టీ అత్యధిక అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేయాలని సూచించారు. గతంలో మహేశ్వరం మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో కొన్ని స్థానాలు చేజారాయని, ఈ సారి ఈ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పాపయ్య, నాయకులు జంగయ్య, అనంతయ్య గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు యాదిష్, మండల మాజీ అధ్యక్షుడు మాధవచారి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెపోరులో కాంగ్రెస్‌దే విజయం



సమావేశంలో మాట్లాడుతున్న అనితారెడ్డి

జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ అనితారెడ్డి

మహేశ్వరం: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహేశ్వరం, కందుకూరు మండలాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఘట్టుపల్లి కొరుపోలు చంద్రారెడ్డి(కేసీఆర్) రిసార్ట్‌లో ఆయా మండలాల్లోని క్లస్టర్ ఇన్‌చార్జిలు, కో–ఆర్డినేటర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గ్రామంలో బూత్, గ్రామ, క్లస్టర్, మండల స్థాయిల్లో కమిటీలను నియమించి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. కొన్ని గ్రామాల్లో కమిటీలు వేయడం కొంత ఆలస్యమైందని త్వరలో వాటిని వేసి రిపోర్టు చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్, నేనావత్ రాజునాయక్, రాకేష్‌రెడ్డి, ఆవుల యాదయ్య, అల్లె కుమార్, మురళీధర్‌రెడ్డి, విఠల్‌నాయక్, కంది రమేశ్, నర్సింహయాదవ్, ఇర్షాద్, శ్రీనివాస్‌గౌడ్, లాజర్, సుభాష్, శ్రీశైలం, యాదగిరి, రాజేందర్, లోకేష్ పలువురు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు, నాయకులు

కందుకూరు: మండల పరిధిలోని నేదునూరులో గతంలో 111 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, మళ్లీ కొత్తగా 57 మంజూరయ్యాయి. ఆ మంజూరు పత్రాలను బుధవారం పంచాయతీ కార్యదర్శి రాజేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకగళ్ల పుష్పదర్శన్, పీఏసీఎస్ డైరెక్టర్ సాధ పాండురంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ మండల కో–ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడంతో పాటు నిర్మించుకుంటున్న వారికి బిల్లులు సైతం మంజూరయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారు నిర్మాణాలను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో చెన్నకేశవుల దేవాలయ చైర్మన్ రూప్‌చందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బొర్ర సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాలాల్లో రసాయన వ్యర్థాలు చేరనివ్వొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: ఆటోనగర్ పారిశ్రామిక వాడ నుంచి వచ్చే రసాయనాలు ఓపెన్ నాలాలో చేరకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. సౌత్‌ఎండ్ పార్కుకాలనీ, డీపీనగర్, సెవెన్‌హిల్స్‌కాలనీ, హిమపురికాలనీ, స్వాతిగార్డెన్స్ కాలనీవాసులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. పై కాలనీల నుంచి వచ్చే డ్రైనేజీ మురుగుతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరద కాలువలోకి డ్రైనేజీ మురుగు కలువకుండా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఆరు నెలల పాటు శ్రమించి ఆటోనగర్ పారిశ్రామికవాడ నుంచి రసాయన వ్యర్థాలు రాకుండా చర్యలు చేపట్టానని, సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని పేర్కొన్నారు. రసాయన వ్యర్థాలు వరదకాలువల్లోకి చేరుస్తున్న వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరద కాలువను బాక్స్‌టైప్ నాలాగా మార్చాలా..? నూతన నాలాను ఏర్పాటు చేయాలా క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదిక అందజేయాలని హయత్‌నగర్ సర్కిల్ ఈఈ రమేష్‌బాబును ఆదేశించారు.

బోనాలకు ఆహ్వానం

మన్సూరాబాద్: ఈ నెల 20న జరిగే బోనాల ఉత్సవంలో అమ్మవారి ఫలహార బండి ఊరేగింపు నిర్వహిస్తున్నామని అఖిల భారత యాదవ మహాసభ ఎల్‌బీనగర్ యూత్ ప్రెసిడెంట్ జెనిగే అఖిల్ యాదవ్ పేర్కొన్నారు. ఉత్సవానికి హాజరు కావాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఆహ్వానించారు.